



● బజార్‌హత్నూర్‌లో అధికారులతో వాగ్వాదానికి దిగిన లబ్ధిదారులు

● ఇచ్చోడ మండలం బోరిగాం గ్రామంలో కొనసాగుతున్న గ్రామసభ



గ్రామాల్లో.. గందరగోళం!

- జిల్లాలో మొత్తం 113 గ్రామాలు, 17 వార్డుల్లో పూర్తయిన గ్రామ సభలు
- నాలుగు పథకాల అమలుకు లబ్ధిదారుల ఎంపిక
- మళ్లీ దరఖాస్తులు తీసుకోవడంపై మండిపడుతున్న జనం
- పలు గ్రామాల్లో అధికారులతో వాగ్వాదానికి దిగిన లబ్ధిదారులు
- ఈనెల 24 వరకు గ్రామసభలు నిర్వహించేందుకు ఏర్పాట్లు

ఆదిలాబాద్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): పలు సంక్షేమ పథకాల అమలుకు అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగానే మంగళవారం జిల్లావ్యాప్తంగా 113 గ్రామ పంచాయతీలు, మున్సిపల్ పరిధిలోని 17 వార్డుల్లో గ్రామసభలను నిర్వహించి అర్హులైన లబ్ధిదారుల జాబితాను అధికారులు సిద్ధం చేశారు. దశల వారీగా ఈనెల 24 వరకు గ్రామసభలను నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయనున్నారు. దానాధారంగానే ఈనెల 26 నుంచి నాలుగు సంక్షేమ పథకాలను అమలు చేయనున్నారు. జిల్లాలోని 21 మండలాల పరిధిలో 473 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. అలాగే ఆదిలాబాద్ మున్సిపల్ పరిధిలో 49 వార్డులు కొనసాగుతున్నాయి. అయితే తొలిరోజు నిర్వహించిన గ్రామసభలు కొన్నిచోట్ల గందరగోళ పరిస్థితులకు దారి తీసింది. ఇప్పటికే ప్రభుత్వం విడుదల చేసిన జాబితాలో అర్హులైన లబ్ధిదారుల పేర్లు గల్లంతు కావడంతో ఆగ్రహం వ్యక్తమైంది. అనర్హులకు అవకాశం దక్కడంపై అధికారులను నిలదీశారు. చాలాచోట్ల ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల కోసం తీవ్రమైన పోటీ కనిపించింది. కానీ లక్షల్లో దరఖాస్తులు వస్తే వేలల్లో లబ్ధిదారుల జాబితాను సిద్ధం చేయడంపై విమర్శలు వ్యక్తమయ్యాయి. ఇప్పటికే ప్రజాపాలన దరఖాస్తులు,



జిల్లాలో తొలిరోజు నిర్వహించిన గ్రామ సభల్లో కొత్తగా వచ్చిన దరఖాస్తులిలా..

రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులు	5,542
ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన దరఖాస్తులు	1,851
ఆత్మీయ భరోసా కోసం వచ్చిన దరఖాస్తులు	1,615

సమగ్ర కులగణన సర్వేను చేపట్టి కుటుంబాల వివరాలను పూర్తిస్థాయిలో సేకరించినా.. లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. అసలు అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతాయా? లేదా? అనే ప్రశ్నలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి.

ఇందిరమ్మ కమిటీలదే కీలకపాత్ర

ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో ఇందిరమ్మ కమిటీలదే కీలకపాత్ర కనిపిస్తోంది. గ్రామాలు, వార్డుల వారీగా ఇప్పటికే ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలను నియమించింది. వారిచ్చిన సలహాలు, సూచనలు సిఫారసుల ఆధారంగానే సంక్షేమ పథకాల అమలుకు లబ్ధిదారులను ఎంపిక చేసే అవకాశం కనిపిస్తోంది. అయితే ఇందిరమ్మ కమిటీలపై చాలా గ్రామాలలో తీవ్ర విమర్శలు ఉన్నాయి. బోథ్ నియోజకవర్గంలో పార్టీలకతీతంగా ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయడంపై అధికార పార్టీ నేతలు తీవ్రంగా మండిపడుతున్నారు. మిగితా చోట్ల కాంగ్రెస్ కార్యకర్తలతోనే ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేశారంటూ విమర్శలు వ్యక్తమవుతున్నాయి. అయితే ఇలాంటి పరిస్థితులతో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉంటుందా? అనేదానిపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గ్రామసభల్లో ఫైనల్ చేసిన లబ్ధిదారుల జాబితా ప్రకారమే పథకాలను మంజూరు చేస్తారా? లేదా? అధికార పార్టీ నేతలు చెప్పిన వారికే పథకాలను అందిస్తారా? అనే దానిపై తీవ్రమైన చర్చ సాగుతోంది. అలాగే రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసా, రైతుభరోసా పథకాల అమలులో ఇందిరమ్మ కమిటీల సలహాలు, సూచనలు కీలకంగా మారనున్నాయి.

సర్వే వివరాలు ఏమైనట్టు?

సంక్షేమ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రజాపాలన దరఖాస్తులు, సమగ్ర కుటుంబ కులగణన సర్వేను చేపట్టింది. ఈ సర్వేల ఆధారంగానే పథకాల అమలు ఉంటుందని అందరూ భావించారు. కానీ ప్రభుత్వం విడుదల చేసిన లబ్ధిదారుల జాబితాలు తప్పుల తడకగా మారడంతో ప్రభుత్వం సేకరించిన సర్వే వివరాలు ఏమైనట్టు అన్న ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. సర్వేను చేపట్టి వివరాలను సక్రమంగా ఆన్‌లైన్‌లో నమోదు చేయక పోవడంతోనే ఇలాంటి పొరపాట్లకు కారణమన్న వాదనలు వినిపిస్తున్నాయి. మళ్లీ గ్రామ సభల్లో కొత్తగా అర్హులైన లబ్ధిదారుల నుంచి రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు తీసుకోవడంపై ప్రజలు మండిపడుతున్నారు. ఎన్నిసార్లు దరఖాస్తులు చేసుకున్నా.. ప్రభుత్వం వద్ద అర్హులైన లబ్ధిదారుల వివరాలు లేకపోవడం ఏమిటన్న వాదనలు వినిపిస్తున్నాయి. కాగా, జిల్లావ్యాప్తంగా తొలిరోజు గ్రామసభల్లో ఇందిరమ్మ ఇళ్ల కోసం 1,851 మంది కొత్తగా దరఖాస్తు చేసుకోగా.. రేషన్ కార్డులకు 5542, ఆత్మీయ భరోసా కోసం 1,615 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటికే అర్హులైన లబ్ధిదారుల జాబితాను ప్రభుత్వం విడుదల చేసినా.. మళ్లీ వేల సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి.

లబ్ధిదారుల ఎంపికపై మండిపాటు

పలు గ్రామాల్లో నిబంధనలకు విరుద్ధంగా లబ్ధిదారులను ఎంపిక చేశారంటూ ప్రజలు మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో దరఖాస్తు చేసుకున్నా.. ఇప్పటికీ రేషన్‌కార్డులు రాలేవంటూ? పలువురు ఆగ్రహం వ్యక్తం

(తరువాయి 6వ పేజీలో...)



జిల్లాకేంద్రంలో కమ్ముకున్న దట్టమైన పొగమంచు

వణుకు పుట్టిస్తున్న చలి

- జిల్లాపై మళ్లీ పంజా విసురుతున్న చలి
- రాత్రీ, పగలు అనే తేడా లేకుండా చలి ప్రభావం
- బేల మండలంలో అత్యల్పంగా 7.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత నమోదు
- పిల్లలకు, వృద్ధులకు తప్పని తిప్పలు

7లో



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న కలెక్టర్, సబ్ కలెక్టర్లు

గురుకుల కళాశాల తనిఖీ

● మెనూ పాటించడం లేదని కలెక్టర్ ఆగ్రహం

ఉట్నూర్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని లాల్‌టేకిడి గురుకుల జూనియర్ కళాశాలను కలెక్టర్ రాజర్షిషా మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం సమయంలో ముందుగా స్టోర్ రూమును పరిశీలించారు. రిజిష్టర్లను పరిశీలించిన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు గుడ్లు పెట్టక పోవడంతో కళాశాల సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు పండుగకు వెళ్లి తక్కువగా వచ్చారని, సాయంత్రం వరకు ఎక్కువగా వస్తారని అప్పుడు పెడతామని సిబ్బంది జవాబు ఇవ్వడంతో మెనూ పాటించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని అన్నారు. కలెక్టర్ వెంట ఉట్నూర్ సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్, ఆర్‌సీవో ఆగస్టియన్ ఉన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

● ఉమ్రి గ్రామ సభలో జిల్లా కలెక్టర్ రాజర్షిషా

ఉట్నూర్, జనవరి21 (ఆంధ్రజ్యోతి): జిల్లాలోని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసమే రాష్ట్ర ప్రభుత్వం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహిస్తోందని జిల్లా కలెక్టర్ రాజార్షిషా అన్నారు. మంగళవారం ఉట్నూర్ మండలంలోని ఉమ్రి గ్రామంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. ప్రత్యేక అధికారి సుధాకర్, ఎంపీడీవో రాంప్రసాద్ లు కలెక్టర్, సబ్ కలెక్టర్లకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ముందుగా పాలన గ్రామసభ సమీపంలో ఏర్పాటు చేసిన కౌంటర్లను ఆయన పరిశీలించారు. ప్రతికౌంటర్ వద్దకు వెళ్లి దరఖాస్తులు చేసుకున్న లబ్దిదారుల పూర్తి వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ ఈనెల 26 నుంచి ప్రభుత్వం ప్రజలకు కావాల్సిన నాలుగు పథకాలను ప్రారంభిస్తోందన్నారు. ప్రజలు ఎవరు కూడా అధైర్యపడవద్దని, మంజూరు కాని వారికి మరొకసారి మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం ఎంపీడీవో రాంప్రసాద్ మాట్లాడుతూ ఉమ్రిలో 110 మందికి ఆత్మీయ భరోసా, 675 మందికి రైతు భరోసా, 50 మందికి కొత్త రేషన్‌కార్డులు, 228 మందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని, రాని వారు ఎవరైనా ఉంటే దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీవో సునిల్‌రెడ్డి, ఈజీఎస్ ఏపీవో రజనికాంత్, తదితరులు పాల్గొన్నారు.



ఉమ్రిలో ప్రజాపాలన గ్రామసభకు హాజరైన ప్రజలు



పిప్రిలో దరఖాస్తుల స్వీకరణ కౌంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్

● గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి

ఇంద్రవెల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ఈనెల 26 నుంచి అమలు చేయనున్న నాలుగు సంక్షేమ పథకాల అమలులో భాగంగా ఈనెల 24వ తేదీ వరకు నిర్వహించే గ్రామసభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం మండలంలోని సమాక, పిప్రి గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలకు కలెక్టర్, సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్‌తో కలిసి హాజరయ్యారు. వారికి ఆదివాసీ సంప్రదాయ వాయిద్యాల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం పిప్రి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో దరఖాస్తుల స్వీకరణ కౌంటర్‌ను పరిశీలించారు. ఇందులోమండల ప్రత్యేక అధికారి, డీఆర్డీఏ పీడీ రాథోడ్ రవీందర్, తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముఖడే ఉత్తం, ఎంపీవో జీవన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న గ్రామస్థులు

సూర్యనగర్ పంచాయతీ ఏర్పాటు చేయండి

బోథ్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని సాగర గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న సూర్యనగర్ గ్రామాన్ని ప్రత్యేక గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేయాలని ఆ గ్రామస్థులు మంగళవారం తహసీల్దార్ సుభాష్ చంద్ర, ఎంపీడీవో రమేష్‌లకు విన్నవించారు. తమ గ్రామంలో 120 గిరిజన కుటుంబాలు, 40 హరిజన, దళిత కుటుంబాల వారు జీవిస్తున్నారని, అంతేగాక 520 ఓట్లు ఉన్నారని ఎంపీడీవోకు తహసీల్దార్ వివరించారు. జనాభా సహితంగా 818 మంది ఉన్నారని, గ్రామ పంచాయతీగా ప్రకటించేందుకు అన్నివిధాల తమ గ్రామానికి అర్హత ఉందన్నారు. ప్రభుత్వ భవనాల నిర్మాణానికి నాలుగు ఎకరాల 12 గుంటల భూమి ఉందని పేర్కొన్నారు. నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసేందుకు గాను జిల్లా ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాలని కోరారు.

'దాడి చేసిన వారిని శిక్షించాలి'

ఆదిలాబాద్ రూరల్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రంగారెడ్డి జిల్లాలోని తుక్కుగూడ హెచ్‌ఎంపై దాడి చేసిన వారిని వెంటనే శిక్షించాలని పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నర్ర నవీన్ యాదవ్ డిమాండ్ చేశారు. ఆదిలాబాద్‌లోని కేఆర్‌కే కాలనీ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులతో కలిసి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా చూడాలని కోరారు.

విజేతలకు బహుమతుల అందజేత

నేరడి గొండ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుమారి గ్రామంలో గల జడ్పీఎస్ఎస్ పాఠశాలలో నిర్వహించిన సీఎం కప్ విజేతలకు మంగళవారం నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆడె గజేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో రాణిస్తే జీవితంలో ఎంత పెద్ద ఇబ్బందులు వచ్చిన ధైర్యంగా ఎదుర్కొంటారని, క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక ధృడత్వం లభిస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి క్రీడలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, రానున్న ఒలింపిక్ పోటీల్లో పాల్గొనడానికి రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ ప్రారంభించడం జరుగుతుందన్నారు. సీఎం కప్‌తో గ్రామీణస్థాయి క్రీడాకారులను వెలికితీసి వారికి ప్రోత్సాహం అందిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బహుమతులను అందజేస్తున్న ఆడె గజేందర్

అర్హులైన వారికి పథకాలు అందాలి

● ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్

ఆదిలాబాద్ రూరల్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): సమాజంలోని చివరి వరసలో ఉన్న పేదోడికి ప్రభుత్వ ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పని చేయాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. మంగళవారం ఆదిలాబాద్ పట్టణంలోని రవీంద్రనగర్‌లో నిర్వహించిన వార్డు సభకు అదనపు కలెక్టర్ శ్యామలాదేవితో కలిసి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వార్డు సభలో లబ్ధిదారుల జాబితాను అధికారులు చదివి వినిపించారు. అనంతరం పథకాలపై ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు చివరి వరుసలోని పేదోడికి అందించేల అధికారులు కృషి చేయాలన్నారు. ఎన్నికల వరకే పార్టీలని గెలిచిన తర్వాత ప్రజల సంక్షేమం కోసమే అందరు పని చేయాల్సి వస్తుందన్నారు. ప్రభుత్వాలు ప్రజల వని, పార్టీలవి కాదన్న విషయాన్ని గ్రహించాలన్నారు. అదే విధంగా పథకాల లబ్ధి కోసం నాయకులు, అధికారులను ప్రసన్నం చేసుకుంటే వస్తాయన్న ఆలోచనలను తీసేయాలన్నారు. అంతేకాకుండా లబ్ధిదారుల ఎంపిక పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలన్నారు. స్థలం ఉన్న వారికే ఇళ్లు ఇస్తామంటే పేదలకు ఇళ్లు రావన్నారు. స్థలాలు లేని పేదలకు కూడా స్థలాలు ఇచ్చి ఇండ్లు కట్టించాలని అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరినట్లు తెలిపారు. పథకాల కోసం మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని, పూర్తి పారదర్శకంగా ఎంపిక ఉంటుందని అదనపు కలెక్టర్ శ్యామలదేవి అన్నారు. గ్రామ పభల ద్వారా ప్రజల సమక్షంలోనే ఎంపిక చేస్తామన్నారు. మధ్యవర్తులను నమ్మి మోసపోకుండా జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు, వార్డు కౌన్సిలర్ గంద్రత్ లక్ష్మీ, బీజేపీ పట్టణ అధ్యక్షుడు లాలామున్న, అధికారులు రుచిత, సీహెచ్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



దరఖాస్తులను స్వీకరిస్తున్న ఎమ్మెల్యే పాయల

దేవ్‌నగర్‌లో సమస్యల తిష్ఠ!

- గిరిజనులెవరికీ అందని సంక్షేమ పథకాలు
- అప్పుడే మొదలైన మంచినీటి ఎద్దడి
- గ్రామంలో వంద మందికిపైగా జనాభా
- వ్యవసాయమే ప్రధాన జీవనాధారంగా జీవిస్తున్న 40 కుటుంబాలు

7లో



గ్రామంలో వృథాగా ఉన్న శుద్ధజల పథకం

నిరసనల మధ్య గ్రామసభలు ప్రారంభం

● ఆదిలాబాద్ జిల్లాలో పలుచోట్ల లబ్ధిదారుల ఆందోళన ● అర్హులైన వారికి పథకాలు రాలేదంటూ అధికారులతో వాగ్వాదం

తాంసి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న గ్రామ సభలు మండలంలో మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి. మొదటి రోజు బండలనాగాపూర్, పాలుాడి, అంబుగావ్, గ్రామాలలో ఈ గ్రామ సభలు నిర్వహించారు. ప్రారంభం రోజే గ్రామసభల్లో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. ప్రభుత్వం పూర్తిస్థాయిలో లబ్ధిదారులకు న్యాయం చేయడం లేదని పలువురు ఆరోపించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీలు సక్రమంగా జరగడం లేదని నిలదీశారు. రేషన్ కార్డుల్లో అరులైన వారికి అవకాశం కల్పించలేదని నిలదీశారు. రుణమాఫీ పూర్తి స్థాయిలో కాలేదని మండిపడ్డారు. దీంతో గ్రామ సభలకు వచ్చిన అధికారులు సమావేశాలు నిర్వహించి వెళ్ళిపోయారు.

● రసాభాసగా గ్రామసభలు

సిరికొండ: మండలంలోని కొండాపూర్, జెండాగూడ, రాంపూర్(బి), సిరికొండ గ్రామ పంచాయతీల పరిధిలో మంగళవారం అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఈ గ్రామసభల్లో భాగంగా సిరికొండలోని స్థానిక మహాలక్ష్మి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన గ్రామసభ రసాభాసగా సాగింది. రైతుభరోసా, ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హులైన లబ్ధిదారుల జాబితాలను ప్రదర్శించకుండానే అర్ధాంతరంగా ముగించేశారు. ముందుగా రేషన్‌కార్డులు, ఆత్మీయ భరోసాకు సంబంధించిన జాబితాలను గ్రామసభలో చదివి వినిపించగానే.. బీఆర్ఎస్ నాయకులు అర్హులైన లబ్ధిదారులకు రాలేదని అధికారులతో వాగ్వాదానికి దిగారు. దీంతో కాంగ్రెస్ పార్టీ నాయకులకు, బీఆర్ఎస్ పార్టీ నాయకుల మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం నడిచింది. దీంతో స్థానిక ఎస్సై శివరాం కలుగజేసుకుని ఇరు పార్టీల నాయకులను శాంతింపజేశారు. అనంతరం అధికారులు ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా జాబితాలను సభలో ప్రదర్శించకుండానే సభను ముగించి వెళ్లిపోయారు. అలాగే కొండాపూర్, జెండాగూడ, రాంపూర్(బి) గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసిన జాబితాను అధికారులు రూపొందించారు. కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ అభిజ్ఞాన్ మాలవీయ, డీఎల్పీవో ఫణిందర్, ఎంపీడీవో రవీందర్, తహసీల్దార్ తుకారాం, ఏడిఏ రామకిషన్, డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్, పంచాయతీ కార్యదర్శిలు అరుణ్‌కుమార్, శ్రీనివాస్, లఖన్, దయానంద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.



బజార్‌హత్నూర్ అధికారులతో వాగ్వాదానికి దిగిన గ్రామస్థులు



ఖోడాద్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో అధికారులను ప్రశ్నిస్తున్న గ్రామస్థులు

● అర్హులైన లబ్ధిదారులకు రాలేదని ఆందోళన

తలమడుగు: రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు ప్రతీ ఒక్కరికి అదేవిధంగా చూడాలని ఏర్పాటు చేసిన గ్రామసభలు రసభసగా మారాయి. మండలంలోని ఖోడాద్ గ్రామంలో ప్రజా పాలన గ్రామసభ నిర్వహించారు. పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నాలుగు పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల వివరాలను వెల్లడించారు. అయితే అర్హులైన తమకు కొత్త రేషన్ కార్డు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో పేర్లు రాలేదని గ్రామస్థులు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో గ్రామం మొత్తం తొమ్మిదిమంది పేర్లు మాత్రమే రావడంతో గ్రామస్థులు గందరగోళానికి లోనయ్యారు. అధికారుల నిర్లక్ష్యంతోనే అర్హులైన లబ్ధిదారులకు పథకాలు అందడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో ఇందులో మందికి భూమిలు లేక వ్యవసాయ కూలీ పనులు ఉపాధి పనులు చేసుకున్నప్పటికీ వారికి ఆత్మీయ భరోసా అందడం లేదన్నారు. అదే విధంగా ఇల్లు లేక పూరిగుడిసెలో జీవిస్తున్న వారికి కూడా పక్క ఇండ్లు మంజూరు కాలేదన్నారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపీడీవో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆయా పథకాలలో తమ పేర్లు రాని అర్హులైన వారు మళ్లీ దరఖాస్తు చేసుకునే వీలుగా ప్రభుత్వం మండల కేంద్రంలో సేవా కేంద్రాన్ని ఏర్పాటు తీసుకోవాలని ఆదేశాలు ఇచ్చిందన్నారు. గ్రామ ప్రజలు సేవ కేంద్రంలో దరఖాస్తులు సమర్పించాలని, తప్పకుండా అర్హులైన వారికి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందే విధంగా చూస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏపీవో మేఘమాల, పంచాయతీ కార్యదర్శి శివకుమార్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సిరికొండలో అధికారులతో వాగ్వాదానికి దిగిన బీఆర్ఎస్ నాయకులు

● కాంగ్రెస్, బీఆర్ఎస్ వర్గీయుల దూషణల మధ్య..

బజార్‌హత్నూర్: మండలంలోని ఆయా గ్రామ పంచాయతీల పరిధిలో గంధరగోళాల మధ్య ప్రజాపాలన గ్రామసభలు ప్రాంభమయ్యాయి. అర్హులైన వారిపేర్లు లబ్ధిదారుల జాభితాలో ఉండక పోవడంతో గ్రామస్థులు అధికారులతో వాగ్వాదానికి దిగారు. గందరగోళం మధ్య గ్రామసభలను అధికారులు కొనసాగించారు. ఇంతలో బీఆర్ఎస్ వర్గీయులు అర్హతలున్న లబ్ధిదారుల జాబితాలో ఎందుకు లేదని అధికారులను ప్రశ్నించారు. దీంతో మళ్లీ దరఖాస్తులు స్వీకరిస్తామని అధికారులు చెప్పారు. దీంతో కావాలనే కాలయాపన చేస్తున్నారని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు డుబ్బుల చంద్రశేఖర్ అధికారులను నిలదీశారు. దీంతో అక్కడే ఉన్న కాంగ్రెస్ వర్గీయులు వాగ్వాదానికి దిగడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొంది. ఇంతలో పోలీసులు జోక్యం చేసుకోవడంతో సద్దుమనిగింది. మండలంలోని బజార్‌హత్నూర్, దేగామ, భుర్కపల్లి, గోకొండా, హర్కాయి గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు.

గ్రామాల్లో గందరగోళం!

(5వ పేజీ తరువాయి...)

చేశారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంపై భారీ ఆశలు పెట్టుకున్నా.. జాబితాలో చోటు దక్కలేదని అధికారులతో వాగ్వాదానికి దిగారు. ముఖ్యంగా బజార్‌హత్నూర్ మండల కేంద్రంలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభలో ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, లబ్ధిదారుల జాబితాలో అర్హులైన వారి పేర్లు లేకపోవడంతో తీవ్ర ఆగ్రహం వ్యక్తమైంది. దీంతో మళ్లీ దరఖాస్తులు చేసుకోవాలని అధికారులు సూచించారు. పోలీసులు జోక్యం చేసుకుని ఆందోళన సద్దుమణిగే విధంగా చర్యలు చేపట్టారు. అలాగే ఇచ్చోడ మండలం బోరిగామ గ్రామంతో పాటు భీంపూర్ మండలం పిప్పల్‌కోటి, సిరికొండ, బేల మండలం అవల్‌పూర్, తదితర గ్రామాల్లో అధికారులను నిలదీశారు. పలుచోట్ల ఆరు గ్యారంటీలపై అధికారులను నిలదీశారు. క్షేత్రస్థాయిలో సర్వేలు చేపట్టి వివరాలు సేకరించినా.. లబ్ధిదారుల ఎంపికలో అక్రమాలు జరిగాయంటూ ఆరోపించారు. పూర్తి స్థాయిలో పథకాలను అమలు చేసి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులను మంజూరు చేయాలని డిమాండ్లు వెల్లువెత్తాయి.

క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎమ్మెల్యే

నేరడిగొండ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ అన్నారు. మంగళవారం మండలంలోని రోల్ మామడ సహాయ ఆదివాసీ యూత్ ఆధ్వర్యంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహకారంతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌ను నేరడిగొండ మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఖ్య అతిథిగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడారు. ఇందులో మండల కన్వీనర్ శివారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ మహేందర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, అనిల్ అన్న యువసైన్యం అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, కరణ్, సర్పంచ్, గులాబ్ సింగ్, శ్యామ్‌రెడ్డి, అనిల్, మణిరాజ్, గ్రామస్థులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

'హామీల అమలులో కాంగ్రెస్ విఫలం'

ఆదిలాబాద్ అర్బన్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ అంటే అభయ హస్తం కాదు ప్రజలపై మోపిన భస్మాసుర హస్తం అని, హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందని మాజీ మంత్రి జోగు రామన్న ధ్వజమెత్తారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ నేతలతో కలిసి పాల్గొన్నారు. ముందుగా రైతుల ఆత్మహత్యలపై బీఆర్ఎస్ అధ్యయన కమిటీలో సభ్యుడిగా జోగు రామన్నను నియమించడం పట్ల బీఆర్ఎస్ నేతలు సంతోషం వ్యక్తం చేసి సన్మానించారు. ఈ సందర్భంగా రామన్న మాట్లాడుతూ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని చెప్పిన సీఎం.. సంవత్సరం గడిచినా వాటి ఊసే లేదన్నారు. నామ్‌కే వాస్తేపథకాలను అమలు చేస్తున్నారన్నారు. అలాగే లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియల్లో భాగంగా నిర్వహించే గ్రామ, వార్డు సభల్లో కాంగ్రెస్ నాయకులను ఇచ్చిన హామీలపై నిలదీయాలని సూచించారు. ఇందులో ఇజ్జగిరి నారాయణ, మెట్టు ప్రహ్లాద్, పెందూర్ దేవన్న, బట్టు సతీస్, మార్శెట్టి గోవర్ధన్, కుమ్రరాజు, ఉగ్గేవిఠల్, సంతోష్, దయాకర్, అశోక్, జావిద్, తదతరులు పాల్గొన్నారు.

పథకాలు అందరికీ అందాలి : బీజేపీ

తాంసి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలలో ప్రతీఒక్కరికి అవకాశం కల్పించాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సామ సంతోష్ రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వడ్డాది గ్రామంలో కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేవంత్ సర్కార్ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతోందని ఆరోపించారు. కొన్ని ప్రాంతాల్లో ఇష్టానుసారంగా లబ్ధిదారులను ఎంపిక చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజల పక్షానా ఉంటూ సమస్యలపై నిలదీస్తామని దీనికి ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. స్వామి, రవీందర్, లింగన్న, తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను పరామర్శించిన 'కంది'

ఆదిలాబాద్ రూరల్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ఇటీవల మాలేపూర్ ఘాట్ వద్ద రోడ్డు ప్రమాదంలో ఐచర్ వాహనం బోల్తా పడిన ఘటనలో గాయపడి రిమ్స్ ఆస్పత్రి చికిత్స పొందుతున్న క్షతగాత్రును ఆదిలాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మెరుగైన వైద్య చికిత్సలు అందించాలని డాక్టర్లకు సూచించారు. ఆయన వెంట రిమ్స్ డైరెక్టర్ డాక్టర్ జైసింగ్ రాథోడ్, కాంగ్రెస్ నాయకులు అల్చెట్టి నాగన్న, శ్రవణ్ నాయక్, డేరా కృష్ణ రెడ్డి, ఎంఏ షకీల్, ఎంఏ ఖయ్యుం, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

తలమడుగు, జనవరి 21(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందించేందుకు కృషి చేస్తున్నామని తహసీల్దార్ రాజమోహన్ అన్నారు మంగళవారం మండలంలోని బరంపూర్, అర్లి(కే) గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు అర్హులైన ప్రతీఒక్కరికి అందించేందుకు గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన జాబితాలో పేరు లేనివారు మరోసారి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. లబ్ధిదారుల కోసం మండల కేంద్రంలో మీ సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇందులో పంచాయతీ సెక్రటరీ అనిల్ రెడ్డి, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

● అర్హులకే పథకాలు : ఎంపీడీవో

నేరడిగొండ: రాష్ట్ర ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులకు అందుతాయని ఎంపీడీవో రాజ్‌వీర్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కుంటాల బి.వాంకిడి గ్రామాలలో నిర్వహిస్తున్న సర్వేను పరిశీలించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుకు గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులను గుర్తించనున్నట్లు తెలిపారు. ఎంపీవో ఆయా శాఖల అధికారులు రైతులు పాల్గొన్నారు.

'భవన నిర్మాణానికి నిధులు ఇప్పించండి'

బోథ్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో మాల సంక్షేమ భవనాల నిర్మాణానికి నిధులు ఇప్పించాలని బోథ్ మాల సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎలుక రాజు మాజీ మంత్రి, చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కలిసి విన్నవించారు. మంగళవారం హైదరాబాద్‌లో ఆయన ఇంటికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి విన్నవించడం జరిగింది. స్పందించిన ఆయన ఈ విషయంపై ముఖ్యమంత్రితో చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని వివరించినట్లు రాజు తెలిపారు.

'రోడ్డు సౌకర్యం కల్పించండి'

సిరికొండ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): జెండాగూడ గ్రామం నుంచి సిరికొండ మండల కేంద్రానికి రోడ్డు సౌకర్యం కల్పించాలని గ్రామస్థులు అధికారులకు వినతిపత్రాన్ని అందజేశారు. మంగళవారం జెండాగూడ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొన్న అధికారులు రైతు బరోసా, ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన జాబితాలను చదివి వినిపించారు. అందులో అర్హులైన లబ్ధిదారులను గుర్తించారు. గ్రామసభ అనంతరం గ్రామస్థులు మండల కేంద్రానికి చేరుకోవాలంటే దూర ప్రయాణంతో పాటు అత్యవసర సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎంపీవో సంతోష్, ఆర్ఐ విలాస్, కార్యదర్శి దయానంద్, గ్రామస్థులు పాల్గొన్నారు.

'రాజ్యాంగ దినోత్సవం నిర్వహించాలి'

నేరడిగొండ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని ప్రతీ పోలింగ్ బూత్‌లలో రాజ్యాంగ గౌరవ దినోత్సవాన్ని నిర్వహించాలని బీజేపీ మండల అధ్యక్షుడు సాబ్లే సంతోష్‌సింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన బీజేపీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్‌ని కాంగ్రెస్ పార్టీ ఎలా అవమానించిందో, బీజేపీ పార్టీ ఎలా ఆయనను ఆయన ఆలోచన విధానాన్ని గౌరవించిందో ప్రతి గ్రామానర 22, 23వ తేదీలలో వెళ్లి వివరించాలని ఆయన చెప్పారు. 24, 25వ తేదీలలో ప్రభుత్వ పాఠశాలకు, ఆశ్రమ పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు రాజ్యాంగం గురించి అవగాహన కల్పించే విధంగా వ్యాసరచన పోటీలను నిర్వహించి బహుమతులు ప్రదానం చేయాలని సూచించారు. అలాగే 26న గణతంత్ర దినోత్సవాన్ని ప్రతీ పోలింగ్ బూత్‌లలో ఘనంగా నిర్వహించాలని కోరారు. ఇందులో బీజేపీ నాయకులు, దళిత మోర్చా మండల అధ్యక్షుడు లింగంపల్లి సురేష్, జిల్లా కార్యదర్శి పరశురాం, మండల నాయకుడు మెరుగు శ్రీదర్‌రెడ్డి, పోలింగ్ బూత్ అధ్యక్షులు దూత్పాల రంజిత్, ఏలేటి మనోజ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పట్టుదల ఉంటే విజయం సొంతం



వాడేకర్ లక్ష్మణ్‌ను సన్మానిస్తున్న దృశ్యం

ముథోల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : క్రమశిక్షణ, పట్టుదల ఉంటే విజయం మన సొంతం అవుతుందని ప్రోగ్రాం నిర్వాహకులు ఆనందిత ఫౌండేషన్ చైర్మన్, ఐసీఐ రీజినల్ డైరెక్టర్ వాడేకర్ లక్ష్మణ్ అన్నారు. మండల కేంద్రంలోని బసవ గార్డెన్‌లో మంగళవారం ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత వ్యక్తిత్వ వికాసం తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఇప్పుడు చదివే సమయం కాబట్టి కష్టంగా కాకుండా ఇష్టంగా చదవాలి. ఉన్నత శిఖరాలు చేసుకోవాలని, ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఐసీఐ (ఇంపాక్ట్ ఇంటర్నేషనల్) నేషనల్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ సోను మాట్లాడుతూ... గంపా నాగేశ్వర్‌రావు స్థాపించిన ఇంపాక్ట్ ఫౌండేషన్ నేడు తప్పుదారిన పడుతున్న యువతను సరైన మార్గంలో నడిపించడం కోసం స్థాపించబడిన ఇంపాక్ట్ ఫౌండేషన్ గత ఆగస్టు నెలలో ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ (ఐసీఐ)గా ఏర్పడిందన్నారు. ఐసీఐ ఆధ్వర్యంలో యువతకు కావలసిన నైపుణ్యాలను నేర్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యాంటీ నార్కోటిక్ డిపార్ట్‌మెంట్ ఎస్సీ సీతారామ్ యువత డ్రగ్స్ బారిన పడుతున్నారని డ్రగ్స్ తీసుకోవడం వల్ల కలిగే అపాయాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు చల్లా శ్రీధర్‌రెడ్డి, శ్రీధర్ వీరమళ్ళ, శ్రీనివాస్ పెరుమాండ్ల, సతీష్ తూముతో పాటు వివిధ స్పీకర్లు విద్యార్థులకు కావలసిన జీవిత పాటల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇంపాక్ట్ ట్రైనర్లు కే. తిరుపతి, చక్రి, శ్రీకాంత్, సాయి, మహేశ్వర్‌రెడ్డి, రాజేశ్వర్‌రెడ్డి, సాయినాథ్, ప్రవీణ్, ప్రకాష్ పర్వాజి, వివిధ విద్యాసంస్థలకు చెందిన చైర్మన్లు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, ఆయా పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

● పీఆర్‌టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్‌రెడ్డి



నిర్మల్ అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ఉపాధ్యాయుల సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తానని పీఆర్‌టీయూ టీఎస్ ఎమ్మెల్సీ అభ్యర్థి వంగ మహేందర్ రెడ్డి స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని పీఆర్‌టీయూ భవన్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ముఖ్యమంత్రులతో మాట్లాడి ప్రత్యేక జీవోలు విడుదల చేయించిన చరిత్ర పీఆర్‌టీయూకు మాత్రమే ఉందన్నారు. గత 53 ఏళ్లుగా ప్రభుత్వాలతో పోరాడుతూ ఉపాధ్యాయుల జీవన ప్రమాణాలను పెంచేందుకు కృషి చేసిన సంఘం పీఆర్‌టీయూ అని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో కూడా ఇంకా పెండింగ్‌లో ఉన్న అనేక సమస్యల సాధనకు చిత్తశుద్ధితో కృషి చేస్తానన్నారు. ముఖ్యంగా ఉద్యోగ భద్రత లేకుండా చేసిన సీపీఎస్ విధానం రద్దయ్యే వరకు పోరాడుతానన్నారు. అవసరమైతే ఆమరణ నిరాహార దీక్షకు సైతం సిద్ధమని స్పష్టం చేశారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించే వరకు పోరాటం చేస్తానని ఈ మేరకు హామీ ఇచ్చారు. త్వరలో జరగబోయే టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి గెలిపించాలని ఈ సందర్భంగా ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, మాజీ రాష్ట్ర అధ్యక్షులు అశోక్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు నరేంద్రబాబు, నాయకులు కొబ్బాయి శంకర్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ లబ్ధి చేకూర్చేందుకే గ్రామసభలు

● గ్రామసభలో ప్రారంభంలో నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్ ● కడ్తాల్ గ్రామసభలో రసాభాస ● ఎడ్‌బిడ్‌లో తోపులాట



సోన్ మండలం కడ్తాల్ గ్రామసభలో అధికారులను నిలదీస్తున్న ప్రజలు



తోపులాటలో ఇరుపార్టీల నాయకులు



బీర్నందిలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్‌కుమార్

ఖానాపూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందాలనే ఉద్దేశ్యంతో గ్రామసభలను ప్రభుత్వం నిర్వహిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని బీర్నందిలో నిర్వహించిన గ్రామసభకు ఆయన హాజరయ్యారు. గ్రామసభ నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ప్రభుత్వం అందజేయనున్న నాలుగు పథకాలతో వివరాలను ప్రజలకు చదివి వినిపించాలని అధికారులను ఆదేశించారు. రేషన్‌కార్డులు సహా ప్రతీ సంక్షేమ పథకం అర్హులైన వారందరికీ అందేలా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ప్రజలు ఎటువంటి అపోహలు పెట్టుకోవద్దని సూచించారు. ఖానాపూర్ పట్టణంలో సైతం వార్డు సభలను నిర్వహించారు. మున్సిపల్ సహా ఖానాపూర్, కడెం మండలంలోని పలు గ్రామాల్లో గ్రామసభలు ప్రారంభమయ్యాయి. కాగా పట్టణంలోని 4వ వార్డు పరిధిలో నిర్వహించిన వార్డు సభలో ఇంకా ఎన్నిసార్లు దరఖాస్తులు స్వీకరిస్తారంటూ ప్రజలు అధికారులను ప్రశ్నించారు. పలుచోట్ల ఈ దరఖాస్తుల స్వీకరణ పట్ల పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వేరు వేరు కార్యక్రమాల్లో ఖానాపూర్ మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యనారాయణ, వైస్ చైర్మన్ కావలి సంతోష్, మండల ప్రత్యేక అధికారి జీవరత్నం, తహసీల్దార్ శివరాజ్, ఎంపీడీవో సునీత, ఎంపీవో చిక్యాల రత్నాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు పథకాలు అందడం లేదని నిలదీత

సోన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని కడ్తాల్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభ రసాభాసగా మారింది. మండల ప్రత్యేక అధికారి జడ్పీ సీఈవో గోవింద్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభకు తహసీల్దార్ మల్లేష్, ఎంపీవో కలీం అహ్మద్ హాజరయ్యారు. గ్రామ కార్యదర్శి సుమయ తస్కీన్ ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారుల జాబితాను చదివి వినిపించారు. దీనిపై గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తంచేశారు. అనర్హులను ఎంపిక చేసి అర్హులకు అన్యాయం చేశారని అధికారులను నిలదీశారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో అన్యాయం జరిగిందని, ఈ ప్రభుత్వంలో కూడా అర్హులకు న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. క్షేత్రస్థాయిలో అధికారులు సర్వే నిర్వహించకుండానే లబ్ధిదారుల ఎంపిక ఎలా చేస్తారంటూ మండిపడ్డారు. అధికారులు చేసేదేమీ లేక సభ నిర్వహించకుండానే మధ్యలోనే వెనుదిరిగారు. విషయం తెలుసుకున్న సోన్ సీఐ నవీన్ కుమార్, ఎస్సై గోపి గ్రామానికి చేరుకొని వారికి నచ్చజెప్పారు.

ఇరు పార్టీల నేతల మధ్య తోపులాట

ముథోల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో అధికారులు సంబందిత జాబితా లిస్టును చదివేటప్పుడ గ్రామానికి చెందిన ఇరు పార్టీల నాయకులు కొందరు వారువారు వాగ్వాదానికి దిగారు. దీంతోపాటు ఒకరికొకరు తోసుకోవడంతో కొద్దిమట్టుకు గందరగోళం ఏర్పడింది. అయితే వెంటనే పోలీసులు గ్రామసభకు చేరుకున్నారు. ఇరు పార్టీలకు అక్కడ ఉన్నవారు సముదాయించడంతో సమస్య సద్దుమణిగింది. మరలా గ్రామసభ యధావిధిగా కొనసాగింది. ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం మండలంలోని ఆయా గ్రామాల్లో మొదటి రోజైన ఎడ్‌బిడ్, బోరిగాం, మచ్కల్, ముద్గల్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న నాలుగు పథకాలకు గ్రామసభల్లో దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపిక కోసం సభల్లో అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డుల జాబితా, ఇందిరమ్మ ఇళ్ల జాబితా, ఆత్మీయ రైతుబంధు, తదితర జాబితాలను అధికారులు చదివి వినిపించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొంత మందికి అర్హులైన వారికి రేషన్‌కార్డులు రాలేదని, అర్హులైన ఇందిరమ్మ ఇళ్ల జాబితాలో పేర్లు రాలేదని అధికారులను ప్రశ్నించారు. అర్హులై దరఖాస్తులు చేసుకున్న అర్హుల జాబితాలో పేర్లు రాలేదని ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారులు సూచించారు. అటువంటి వారికి గ్రామ పంచాయతీలో, ఎంపీడీవో కార్యాలయంలో ప్రత్యేకకౌంటర్ ఏర్పాటు చేశామని దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇది నిరంతర ప్రక్రియ కాబట్టి అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందివ్వాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రత్యేక అధికారి రామారావు, తహసీల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో శివ కుమార్, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఏపీవో శిరీషరెడ్డి, ఈజీఎస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారుల జాబితా ప్రదర్శన

దిలావర్‌పూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హులైన లబ్ధిదారుల జాబితాను మంగళవారం జరిగిన గ్రామసభల్లో అధికారులు చదివి వినిపించారు. గ్రామ పంచాయతీ నోటీసు బోర్డుపై ప్రదర్శించారు. మాయపూర్, మాడెగాం, సిర్గాపూర్ గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. జాబితాలో పేరు లేని అర్హులైన వారు ఆయా ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభల్లో ఎంపీడీవో అరుణ రాణి, ఎంపీవో గోవర్ధన్, ఎమ్మార్వో స్వాతి, ఆయా గ్రామాల కార్యదర్శులు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

రేషన్‌కార్డులు నిరంతర ప్రక్రియ.. అర్హులందరికీ ఇస్తాం

లక్ష్మణచాంద, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : రేషన్‌కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతర కార్యక్రమమని, అర్హులందరికీ అందేలా చూస్తామని తహసీల్దార్ జానకి సోమవారం అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా వంటి నాలుగుస్కీమ్‌ల ప్రత్యేక అధికారులైన తహసీల్దార్ జానకి మండల కేంద్రమైన లక్ష్మణచాందలో, ఎంపీడీవో రాధారాథోడ్ వడ్యాల్ తండాలో, డిప్యూటీ తహసీల్దార్ అజీజ్ చింతల్‌చందాలో, ఏఈఈ పుష్పలాయి ధర్మారంలో, ఎంపీవో అమీర్‌ఖాన్ కనకాపూర్‌లో, ఈజీఎస్ టీఏ దినేష్ తిరుపెల్లిలో గ్రామసభలు నిర్వహించి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామసభల్లో ఈ పథకాలకు సంబంధించిన విధి విధానాలను అధికారులు చదివి వినిపించారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ నిరంతర కార్యక్రమమని స్పష్టంచేశారు.

ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తుల సంగతి ఏమైంది ?

ప్రజాపాలనలో ఇచ్చిన దరఖాస్తుల సంగతి ఏమైందని చింతల్‌చందా గ్రామస్థులు గ్రామసభలో నిలదీశారు. ఆ దరఖాస్తులన్నీ ఇంకా గ్రామ పంచాయతీలోనే ఎందుకు ఉన్నాయని ప్రశ్నించారు. ఈ దరఖాస్తులన్నీ తెలంగాణ వ్యాప్తంగా ఆయా గ్రామపంచాయతీల్లోనే భద్రపరిచామని, తెలంగాణ ప్రభుత్వం అందుకు సంబంధించి కంప్యూటర్ ద్వారా ఆన్‌లైన్‌లో లాగిన్ ఐడీ, పాస్వర్డ్ ఇచ్చిన అనంతరం వాటిని ప్రభుత్వ పోర్టల్‌లో నమోదు చేసి అర్హులను గుర్తించి పథకాలు మంజూరు చేస్తామని అధికారులు వివరణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ అడ్వాల పద్మ రమేష్, జడ్పీటీసీ ఓస రాజేశ్వర్, మాజీ సర్పంచ్‌లు సురకంటి ముత్యం రెడ్డి, కే. రాజమణి ప్రభాకర్, సుక్కు రాజవ్వ ముత్తన్న, మేకల రాజేందర్, మాజీ ఎంపీటీసీలు ఓడ్నాల రాజేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

మొదటి రోజు ప్రశాంతంగా గ్రామసభ

నర్సాపూర్(జి), జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అర్లి(కే), బూరుగుపల్లి(జి), నందన్, కుస్లీ గ్రామాల్లో రాష్ట్ర ప్రభుత్వం అందించబోతున్న పథకాలకు సంబంధించి నిర్వహించిన గ్రామసభలు మొదటి రోజు విజయవంతంగా పూర్తయ్యాయని ఎంపీడీవో పుష్పరాణి మంగళవారం ప్రకటనలో తెలిపారు. ఆమె మాట్లాడుతూ... అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలను అమలు చేడయమే లక్ష్యంగా వెళ్తున్నామన్నారు. ఎమ్మార్వో సోమ శ్రీనివాస్, ఎంపీవో తిరుపతిరెడ్డి, ఏపీవో, ఏపీఎం, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాల్, ఐకేపీ సిబ్బంది పాల్గొన్నారు.

ఆశ్రమ పాఠశాల వార్డెన్ సస్పెన్షన్

ఖానాపూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని సుభాష్ నగర్ కాలనీలో గల ప్రభుత్వ బాలికల ఆశ్రమ పాఠశాలలో వార్డెన్‌గా విధులు నిర్వహిస్తున్న శేషారావు సస్పెండ్ అయ్యారు. ఈ మేరకు ఈ నెల 18వ తేదీన ఐటీడీఏ పీవో కార్యాలయం నుండి ఆర్డర్ వెలువడింది. ఈ ఆర్డర్ కాపీని సోమవారం సాయంత్రం శేషారావుకు డీటీడీవో అధికారులు అందజేసినట్లు తెలిసింది. ప్రభుత్వం నుండి మంజూరైన బిల్లులను జీసీసీకి చెల్లించకుండా శేషారావు తన సొంత ఖాతాకు మళ్లించడం ద్వారా ఆయనపై చర్యలు తీసుకుంటున్నట్లు ఉత్తర్వుల్లో ఐటీడీవో పేర్కొన్నారు. 2023-24వ సంవత్సరం నిర్మల్ బాలుర ఆశ్రమ పాఠశాలకు సంబంధించి రూ. 2,95,298, 2022-23వ సంవత్సరం నిర్మల్ జిల్లా ఖానాపూర్ బాలికల ఆశ్రమ పాఠశాలకు సంబంధించి రూ. 6,85,142, 2023-24వ సంవత్సరం నిర్మల్ బాలుర ఆశ్రమ పాఠశాలకు సంబంధించి రూ. 4,58,560 మొత్తం రూ. 14,39,000 జీసీసీకి చెల్లించకుండా ఆయన వ్యక్తిగత ఖాతాకు మళ్లించుకుని సొంతానికి వాడుకున్నట్లు పీవో పేర్కొన్నారు. ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేసినందుకు గాను అతనిని విధుల నుండి సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేశారు. కాగా శేషారావు స్థానంలో ఖానాపూర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వార్డెన్ బాధ్యతలను ఖానాపూర్ గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలకు చెందిన ఎస్టీటీ గోవింద్‌కు అప్పగిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం సాయంత్రం గోవింద్ ఖానాపూర్ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వార్డెన్‌గా బాధ్యతలను స్వీకరించారు.



మూత్రశాలలను పరిశీలిస్తున్న డీఈవో

తాజా ఆహారం.. పరిసరాల శుభ్రత తప్పనిసరిగా పాటించాలి

● జిల్లా విద్యాధికారి రామారావు

● మధ్యాహ్న భోజనం నిర్వాహకులకు, అటెండర్లను సన్మానించిన డీఈవో

ముథోల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు తాజా ఆహారం.. పరిసరాల శుభ్రతను విధిగా పాటించాలని జిల్లా విద్యాధికారి రామారావు అన్నారు. మంగళవారం మండలంలోని ఎడ్‌బిడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక ఉన్నత పాఠశాలలను ఆయన పరిశీలించారు. పాఠశాల ఆవరణలో ఉన్న మరుగుదొడ్లు, మూత్రశాలలు, మధ్యాహ్న భోజనం పరిశీలించి సంతృప్తి వ్యక్తపరిచారు. అలాగే మధ్యాహ్న భోజనానికి ప్రభుత్వం నుండి సరఫరా చేసిన బియ్యం వండిన తర్వాత రైస్ దొడ్డుగా వస్తోందని, ఈ విషయంపై సంబంధిత రెవెన్యూ శాఖ, బియ్యం సరఫరా చేసే అధికారులకు తెలియజేయాలని సూచించారు. విద్యార్థుల హాజరు సంఖ్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రెండు పాఠశాలల్లో మధ్యాహ్నభోజనం చేస్తున్న నిర్వాహకులు భోజబాయి, మొనవ్వలకు అలాగే అటెండర్ రమేష్‌లకు డీఈవో సన్మానించి అభినందించారు. రుచికరమైన భోజనం చేస్తున్నారని, అటెండర్ రమేష్ మూత్రశాలలు, మరుగుదొడ్లు, పరిసరాలు శుభ్రంగా ఉంచారని అభినందించారు. అలాగే ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు చేసిన నృత్యాలకు మంత్రముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రవీణ్ రెడ్డి, మల్లారెడ్డి, రాము, పాషా, తదితరులు ఉన్నారు.



నృత్యం చేస్తున్న విద్యార్థులు



దేవనగర్ గిరిజన గ్రామం




దేవనగర్ ప్రాంతంలో ఐఫాడ్ నిధులతో నిర్మించిన కుంట

ఫోకస్

దేవ్‌నగర్‌లో.. సమస్యల తిష్ట!

● గిరిజనులెవరికీ అందని సంక్షేమ పథకాలు ● గ్రామంలో వేసవికి ముందే మొదలైన మంచినీటి ఎద్దడి



వృథాగా ఉన్న శుద్ధ జల పథకం

ఉట్నూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఉట్నూర్ మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న దేవనగర్‌లో సమస్యలు తిష్టవేశాయి. గ్రామంలో 100కు పైగా జనాభా ఉండగా 40 కుటుంబాలు జీవిస్తున్నాయి. అందరూ గిరిజనులే అయినప్పటి కీ గిరిజన సంక్షేమ పథకాలు తమకు అందడం లేదని ఇక్కడ నివాసం ఉంటున్న నైకపు తెగ, తోటి గిరిజనులు వాపోతున్నారు. ఈ గిరిజనులు అందరూ వ్యవసాయం ఆధారంగా జీవిస్తున్నారు. వీరి భూములు అభివృద్ధికి ఐటీడీఏ ద్వారా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని గిరిజనులు పేర్కొంటున్నారు. కేవలం వర్షాధార పంటలు పండించడానికి గిరిజన రైతులకు అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. గతంలో రెండు దశాబ్దాలకు ముందు ఈ ప్రాంతంలో ఐటీడీఏ అధికారులు ఐఫాడ్ నిధుల ద్వారా కుంటలు నిర్మించినప్పటికీ అవి అలంకార ప్రాయంగా ఉండిపోయాయి. ఈ కుంటలు పునరుద్ధరణతో పాటు ప్రత్యామ్నాయ ఆదాయం కల్పించే దిశగా ఐటీడీఏ అధికారులు కృషి చేయాలని గిరిజన ప్రజలు కోరుతున్నారు.

అప్పుడే మంచి నీటి ఎద్దడి

వందకు పైగా జనాభా ఉన్న దేవగూడ గిరిజన గ్రామంలో రెండు బోర్లు ఉండగా ఒకే ఒక బోరు బావి ద్వారా గిరిజనులు మంచినీటి అవసరాలు తీర్చుకుంటున్నారు. 20వేల లీటర్ల నీటి సామర్థ్యంతో గ్రామీణ నీటిపారుదల శాఖ ఆధ్వర్యంలో నిర్మిం చిన మంచినీటి ట్యాంకు ద్వారా ప్రతీరోజు నీరురావడం లేదని నాలుగు రోజులకు ఒకసారి వస్తుందని గ్రామస్థులు చెప్తున్నారు. ఐదేళ్ల క్రితం గ్రామంలో ఏర్పాటు చేసిన శుద్ధ జల పథకం ఏ మాత్రం పనిచేయక పోవడంతో గిరిజనులు శుద్ధ జల పథకంపై ఆశలు వదులుకున్నారు. సుమా రు 10 లక్షల వరకు కేటాయించి ఏర్పాటు చేసిన అధికారులు ఎవరూ ఈ పథకంవైపు తిరిగి చూడకపోవడంతో శుద్ధజల పథకంలో ఉన్న యంత్రాలు పూర్తిగా చెడిపోయి ఉండవచ్చని గిరిజనులు పేర్కొంటున్నారు.



పట్టించుకునేవారు లేరు

● సీపల్లి గంగేశ్వర్, దేవగూడ

మా గ్రామాన్ని పట్టించుకునేవారే లేరు. మంచి నీటి కోసం ఒకే ఒక బోరు బావి ఉండడంతో ఇబ్బందులు పడుతున్నాం. శుద్ధజల పథకం ఏర్పాటు చేసిన చుక్కనీరు అందించకుండానే మూలనపడింది. ప్రభుత్వ నిధులు వృథా కాకుండా శుద్ధజల పథకం పని చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

ఇప్పటికైనా అధికారులను వెంటనే స్పందించి దేవగూడ గ్రామంలో మంచినీటి అవసరాలు తీర్చడానికి మరో రెండు బోరు బావులు వేయించి మురి కినీటి కాలువలు సైతం నిర్మించాలని, గ్రామంలో సీసీ రోడ్లు వేయించాలని, శుద్ధ జల పథకం పని తీరును మెరుగుపర్చాలని గిరిజనులు కోరుతున్నారు.



గ్రామంలో పనిచేస్తున్న ఒకే చేతిపంపు ఇదే..

పాడిరైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కృషి

● అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



పాడి రైతులకు పాల క్యాన్‌లను పంపిణీ చేస్తున్న అదనపు కలెక్టర్

దిలావర్‌పూర్, జనవరి21 (ఆంధ్రజ్యోతి): పాడిరైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అన్నారు. మండలంలోని సముందర్‌పల్లిలోని విజయడెయిరీ పాల సేకరణ కేంద్రాన్ని మంగళవారం సందర్శించారు. పాల సేకరణ తీరును పరిశీలించారు. రోజుకు 200 లీటర్ల పాలను విజయడెయిరీకి ఇస్తున్న గ్రామానికి చెందిన 60 మంది రైతులను అదనపు కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వరంగ సంస్థ విజయడెయిరీని ఆదరిస్తున్న రైతు లకు ఈ సందర్భంగా పాల క్యాన్‌లను పంపిణీ చేశారు. గ్రామంలో పశువులను పరీక్షించేందుకు ఒక టెవిస్‌తో పాటు నీటి కుంటలు ఏర్పాటు చేయాలని రైతులు కోరారు. కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరిస్తానని అదనపు కలెక్టర్ హామీ ఇచ్చారు. రైతులను ప్రోత్సహిస్తూ విజయ డైరీకి పాలు పోసేలా రైతులను ఒప్పిస్తూ విజయవంతంగా పాల సేకరణ కేంద్రాన్ని నిర్వహిస్తున్న సాయిని అదనపు కలెక్టర్ అభినందించారు. విజయడెయిరీ ద్వారా రైతులకు జరిగే ప్రయోజనాలను విజయ డైరీ మేనేజర్ దస్రు నాయక్ వివరించారు. కార్యక్రమంలో విజయడెయిరీ డీడీ మధుసూదన్, మాజీసర్పంచ్‌లు పిరాజి పటేల్, భాగ్యరావు, పశువైద్యాధికారి గోవర్ధన్, పాడిరైతులు పాల్గొన్నారు.

జిల్లాకేంద్రంలో కనిపిస్తున్న దట్టమైన పొగమంచు





వణుకు పుట్టిస్తున్న చలి

● బేలలో 7.8 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రత

ఆదిలాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆదిలాబాద్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు భారీగా పడిపోవడంతో చలితీవ్రత పెరిగింది. రాత్రిపగలు అనే తేడా లేకుండా చలిప్రభావం కన్పిస్తోంది. మంగళవారం జిల్లా సగటు గరిష్ఠ ఉష్ణోగ్రత 31.3 కాగా, కనిష్ఠంగా 8.2 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. అలాగే బేల మండలం లో అత్యల్పంగా 7.8 డిగ్రీలు, భీంపూర్ మండలం అర్లి(టి)లో 7.9, జైనత్ లో 8.4, ఆదిలాబాద్ రూరల్‌లో 9.4, ఆదిలాబాద్అర్బన్‌లో 9.6 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. జిల్లావ్యాప్తంగా 15 డిగ్రీల లోపే కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఉదయం వేళల్లో దట్టమైన పొగమంచు కన్పిస్తోంది. గత నాలుగైదు రోజులుగా కనిష్ఠ స్థాయిలో ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో చలిప్రభావం ఎక్కువగా ఉంటుందని ప్రజలు వాపోతున్నారు. ముఖ్య ంగా మార్నింగ్ వాకర్స్, రైతు కూలీలు, మున్సిపల్ కార్మికులుచలితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసరమైతేనే తప్ప చిన్న పిల్లలు, వృద్ధులు బయటకు వెళ్లొద్దని వైద్యులు సూచిస్తున్నారు. భిన్నమైన వాతావరణంతో వ్యాధుల ముప్పు ఉంటుందని సూచిస్తున్నారు.



పట్టణ శివారులో కనిపిస్తున్న పొగమంచు

ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య


దిలావర్‌పూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని దిలావర్‌పూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు అన్నారు. పదోతరగతి పూర్తికాబోతున్న విద్యార్థులను నేరుగా పాఠశాలలకు వెళ్లి వ్యక్తిగతంగా కలుస్తూ ప్రభుత్వ కళాశాలలో చేరాలని కోరుతున్నారు. 2025-2026 విద్యాసంవత్సరంలో దిలావర్‌పూర్ ప్రభుత్వజూనియర్ కళాశాలలో చేరాలని సూచించారు. మంగళవారం మంజులాపూర్, చిట్యాల, బన్సపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కాలర్షిప్ సౌకర్యంతో పాటు ఎంపీసీ, బైపీసీ, సీఈసీ, ఏఅండ్‌టీ గ్రూపులు ఉన్నాయన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రిన్సిపాల్ పి. సుదర్శన్ ఆధ్వర్యంలో వార్షిక ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అధ్యాపకులువిష్ణువర్ధన్, కృష్ణశ్రీదేవి, తదితరులున్నారు.



ప్రభుత్వ కళాశాలలో చేరితే కలిగే ప్రయోజనాలు వివరిస్తున్న దృశ్యం



భారీ వాహనాల రాకపోకలతో దుమ్మూ, ధూళి ఇలా..






ఫొటో న్యూస్

నరకప్రాయం.. జాతీయ రహదారి ప్రయాణం!

ఆదిలాబాద్ జిల్లా జైనథ్‌లోని బోరజ్ నుంచి బేల వరకు జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపట్టడుతన్న నేపథ్యంలో ఆ మార్గం గుండా ప్రయాణించాలంటనే వాహనదారులు భయపడుతున్నారు. రోడ్డుమార్గంలో దుమ్మూ, ధూళి వాహనదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తోంది. రహదారి పై నీరు చల్లకుండా సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడం ప్రజల ఇక్కట్లకు కారణమవుతోంది. జాతీయ రహదారి పనులు ముగిసే వరకు ఆ ప్రాంత వాసులకు, ప్రయాణికులకు కష్టాలు తప్పేలా లేవు. ముఖ్యంగా ద్విచక్రవాహనాలు నడిపేవారి పరిస్థితిమరింత ప్రమాదకరంగా మారింది. దుమ్ము నిండిపోవడంతో ఎదుట నుంచి వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలకు ఆస్కారం ఏర్పడుతోంది. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

● (ఆంధ్రజ్యోతి, ఆదిలాబాద్ స్టాఫ్ ఫొటోగ్రాఫర్)





ఎత్తిపోతలకు ఇక పూర్వ వైభవం !



నిరుపయోగంగా ఉన్న మన్మద్ ఎత్తిపోతల పథకం

పిప్రి ఎత్తిపోతల పథకం పనులు

లోకేశ్వరం మండలంలోని అష్ట గ్రామం వద్ద ఉన్న ఎత్తిపోతల పథకం

- రూ. 120 కోట్లతో మరమ్మతులు, ఆధునికీకరణ పనులపై దృష్టి
- నిధుల మంజూరు కోసం నిర్మల్, ముథోల్ ఎమ్మెల్యేల ప్రయత్నాలు
- ప్రస్తుత ఆయకట్టుకు అదనంగా మరో 25వేల ఆయకట్టుకు ప్రయత్నాలు
- జిల్లాలోని 42 ఎత్తిపోతల పథకాలకు పూర్వవైభవం దిశగా అడుగులు

నిర్మల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : జిల్లాలో మూలనపడ్డ ఎత్తిపోతల పథకాలకు పూర్వవైభవం కల్పించే దిశగా నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌లు నడుం బిగిస్తున్నారు. ఈ మేరకు 42 ఎత్తిపోతల పథకాలతో పాటు కొత్త ఎత్తిపోతల పథకాలకు అవసరమైన రూ.120 కోట్లతో వారు ప్రతిపాదనలు రూపొందింపజేశారు. ప్రస్తుతం ఈ ప్రతిపాదనలను వారు ప్రభుత్వానికి నివేదించారు. అయితే ప్రస్తుతం ఈ పథకాల కింద 50వేల ఎకరాల ఆయకట్టును నిర్ధారించారు. అయితే 42 ఎత్తిపోతల పథకాలకు గాను కేవలం మూడు ఎత్తిపోతల పథకాలు మాత్రమే పని చేస్తున్నాయి. మిగతా ఎత్తిపోతల పథకాలన్నీ నిర్వీర్యంగా మారిపోయాయి. అయితే ఈ ఎత్తిపోతల పథకాలన్నీ తిరిగి పనిచేస్తే మరో 25వేల ఎకరాలు అదనంగా సాగునీరు అందించే అవకాశాలుంటాయని అంటున్నారు. ఈ లెక్క ప్రకారం మొత్తం 75వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశాలు ఏర్పడతాయని పేర్కొంటున్నారు. గతంలో ఈ పథకాలన్నీ పంటలకు నీరందించినప్పటికీ నిర్వహణ లోపంతో పాటు అధికారులు, రైతుల బాధ్యత రాహిత్యం అలాగే ప్రభుత్వం మరమ్మతులకు సంబంధించి ఎప్పటికప్పుడు నిధులు మంజూరు చేయకపోవడంతో క్రమంగా ఈ పథకాలన్నీ మూలనపడ్డాయి. కోట్ల రూపాయలు ఖర్చు చేసిన ఈ పథకాలన్నీ ప్రస్తుతం ఉత్సవ విగ్రహాలుగా మిగిలిపోయాయి. ఇతర ఏ జిల్లాలో లేని విధంగా నిర్మల్ జిల్లాలో గోదావరి దాని ఉపనదులను లక్ష్యంగా చేసుకొని ఈ ఎత్తిపోతల పథకాలను నిర్మించారు. అయితే మొదట్లో అధికారులు, రైతులు ఈ పథకాల నిర్వహణపై సీరియస్‌గానే దృష్టి సారించినప్పటికీ ఆ తరువాత వీటి నిర్వహణను గాలికి వదిలేశారు. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పాలనలోనూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత కూడా వీటి నిర్వహణలో నిండా నిర్లక్ష్యం కొనసాగింది. ప్రస్తుతం నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌లు తమ నియోజవర్గ పరిధిలోని ఎత్తిపోతల పథకాలను తిరిగి వినియోగంలోకి తేవాలని పట్టుబడుతున్నారు. దీనికి అనుగుణంగానే మొత్తం 120 కోట్లతో ఎత్తిపోథల పథకాల మరమ్మతు పనులకు ప్రతిపాదనలు రూపొందింపజేశారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయగానే మరమత్తు పనులను జరిపించి పథకాలకు పూర్వ వైభవం తీసుకురావాలని భావిస్తున్నారు.



ఎత్తిపోతలకు మరమ్మతులు చేపడుతున్న దృశ్యం

నిర్మల్ నియోజకవర్గంలో..

కాగా నిర్మల్ నియోజకవర్గంలోని బన్సపెల్లి, దిలావర్‌పూర్, న్యూలోలం ఎత్తిపోథల పథకాలకు మరమ్మతులు జరిపించేందుకు ఒక్క ప్యాకేజీ కింద రూ.75 కోట్లతో ప్రతిపాదనలను రూపొందించారు. ఈ మూడు పనులు కలిపి ఒకటే ప్యాకేజీ కింద చేపట్టాలని భావిస్తున్నారు. అలాగే కంజర్ లిఫ్ట్ ఇరిగేషన్ మరమ్మతుల కోసం రూ. 2 కోట్లతో ప్రతిపాదనలు రూపొందింపజేశారు. సముందర్‌పెల్లి ఎత్తిపోతల పథకం కోసం రూ. 5 కోట్లు, టెంబుర్ని ఎత్తిపోతల పథకం కోసం రూ.5 కోట్లు, నర్సాపూర్ (జి) ఎత్తిపోతల మరమ్మతులకు రూ.2 కోట్లతో ప్రతిపాదనలను రూపొందించారు. ఈ ఎత్తిపోతల పథకాల కింద ఎక్కువ మొత్తంలో సాగుభూములు ఉండడం అలాగే సాగునీరు కూడా అందుబాటులో ఉన్న కారణంగా వీటికి మరమ్మతులు జరిపి తిరిగి వినియోగంలోకి తేవాలని భావిస్తున్నారు.

ముథోల్ నియోజకవర్గంలో...

ముథోల్ నియోజకవర్గంలో ఎత్తిపోతల మరమ్మతుల కోసం కూడా ప్రతిపాదనలు రూపొందించారు. మన్మద్ ఎత్తిపోథల పథకం కోసం రూ.3 కోట్లు, పంచగుడి ఎత్తిపోతల పథకం కోసం రూ. 80లక్షలు, అష్ట ఎత్తిపోతల పథకం కోసం రూ.3 కోట్లు, కౌట ఎత్తిపోతల పథకం కోసం రూ.3 కోట్లు, బ్రహ్మన్‌గావ్ ఎత్తిపోతల పథకం కోసం రూ.6 కోట్లతో ప్రతిపాదనలు రూపొందింపజేశారు. 2013 సంవత్సరంలో ఈ బ్రహ్మన్‌గావ్ ఎత్తిపోతల పథకం పనులు ప్రారంభం కాగా 2018 సంవత్సరంలో పూర్తయ్యాయి. దీని కోసం గానూ రూ.80 కోట్లను కూడా వ్యయం చేశారు. మొత్తం 6వేల ఎకరాలకు సాగునీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే ఇప్పటి వరకు ఒక ఎకరానికి కూడా సాగునీరు అందించలేకపోయారు. ఈ ఎత్తిపోతలు ఊరికి దూరంగా ఉన్న కారణంగా ట్రాన్స్‌ఫార్మర్‌లను అలాగే వాటి యంత్ర సామాగ్రిని దొంగలు ఎత్తుకొని పోయారు. ఇదిలా ఉండగా ప్రస్తుతం పిప్రి ఎత్తిపోతల పథకం పనులు కొనసాగుతున్నాయి.

ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి ఉడుంపట్టు

ఇదిలా ఉండగా జిల్లాలోని 42 ఎత్తిపోతల పథకాలకు పూర్వవైభవం కల్పించాలన్న పట్టుదలతో నిర్మల్ ఎమ్మెల్యే, బీజేపీ శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పట్టుదలతో వ్యవహరిస్తున్నారు. కోట్ల రూపాయలతో ఖర్చు చేసిన ఎత్తిపోతల పథకాలన్నీ మరమ్మతులు లేక వృధాగా మారిపోతున్న అంశాన్ని ఆయన ప్రస్తావిస్తున్నారు. దాదాపు 75వేల ఎకరాలకు సాగునీరు అందించే ఈ ఎత్తిపోతల పథకాలను తిరిగి వినియోగంలోకి తీసుకువస్తే రైతులకు సాగునీటి సమస్య తీరిపోతుందని మహేశ్వర్‌రెడ్డి స్పష్టం చేస్తున్నారు. దీనికి అనుగుణంగానే ఆయన ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్‌తో కలిసి రెండు నియోజకవర్గాలకు సంబంధించిన ప్రతిపాదనలు రూపొందింపజేశారు. దీనికి అనుగుణంగా ఆయన రూ.125 కోట్లతో రూపొందించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించారు. శాసనసభ పక్ష నేతగా తనకున్న పలుకుబడిని ఉపయోగించి నిధులు మంజూరు చేయించేందుకు మహేశ్వర్‌రెడ్డి ముమ్మరంగా ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసినట్లయితే ఇక ఎత్తిపోతల పథకాల మరమ్మతు పనులు పూర్తి చేసి 75వేల ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఏర్పడుతుందని ఆయన భావిస్తున్నారు. దీనికి అనుగుణంగానే ఇప్పటికే మహేశ్వర్‌రెడ్డి సర్కారుపై నిధుల మంజూరు కోసం తనదైన శైలిలో ఒత్తిడి చేస్తున్నారంటున్నారు.

మహిళలు పట్టుదలతో ఎదగాలి

- ఆర్టీవో దుర్గాప్రసాద్



ఆటో మహిళాడ్రైవర్లకు లైసెన్స్‌లను అందజేస్తున్న దృశ్యం

నిర్మల్ అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మహిళలు స్వయం శక్తి పట్టుదలతో ఎదగాల్సిన అవసరం ఉందని నిర్మల్ జిల్లా రవాణా అధికారి పి. దుర్గాప్రసాద్ అన్నారు. మంగళవారం స్థానిక ఆర్టీవో కార్యాలయంలో మహిళా ఆటో డ్రైవర్లకు ఆయన డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేశారు. గతంలో మగవాళ్ళు మాత్రమే అర్హులు అనే విధంగా ఉన్న రవాణా రంగంలో మహిళలు విశేషంగా రాణిస్తున్నారని ఆయన కొనియాడారు. మహిళలు స్వయం శక్తితో పట్టుదల కలిగి ఉంటే అన్ని రంగాల్లో రాణిస్తారని ఆయన పేర్కొన్నారు. తొలిసారిగా కాశవ్వ, మంజుల అనే ఇద్దరు మహిళలకు ఆయన డ్రైవింగ్ లైసెన్స్‌లు అందజేశారు. స్వయం ఆధారిత వృత్తిలో అందరూ సమానులేనని మహిళల భాగస్వామ్యం మరింత పెరగాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్‌నెక్టర్ మహేందర్, ఏఎంవీఐ ముర్తుజా అలీ, రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో హస్తకళా మేళా ప్రారంభం



హస్తకళా మేళాను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్

నిర్మల్ అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : చేనేత హస్త కళాకారులు ఎంతో నైపుణ్యంతో తయారు చేసిన వస్త్రాలను ప్రజలందరూ కొనుగోలు చేసి వారిని ప్రోత్సహించాలన్నారు. నిర్మల్ పట్టణం బాగులవాడ ఎంఎస్ ఫంక్షన్‌హాల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అఖిల భారత హస్తకళా, చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకం మేళాను మున్సిపల్ చైర్మన్ గండ్రత్ ఈశ్వర్ మంగళవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాభారతి అధ్యక్షులు జిల్లా సత్యనారాయణ, సమాయ కార్యదర్శి శనిగారపు కిషోర్‌లు పాల్గొన్నారు.

కదిలి దేవస్థానం పూజ సామాగ్రి, కిరాణా దుకాణం వేలం



దిలావర్‌పూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని శ్రీ మాతాన్నపూర్ణ కదిలి దేవస్థానం పూజ సామాగ్రి, కిరాణా దుకాణాన్ని ఒక సంవత్సరం కాలానికి అధికారులు మంగళవారం వేలం పాట నిర్వహించారు. వేలం పాటలో ఇద్దరు పాల్గొన్నారు. రూ.3,68, 500లకు అల్లాడి అరుణ్ ఆ దుకాణాలను దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్‌పెక్టర్ రవికిషన్‌గౌడ్, ఈవో భూమయ్య, జూనియర్ అసిస్టెంట్ మాధవ్‌రావు పటేల్, దేవస్థానం చైర్మన్ వెంకట్‌రావు పటేల్, డైరెక్టర్లు దత్తు పటేల్, రమేష్, భూమేష్, భక్తులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ ఒక్కరికి

ప్రభుత్వ సంక్షేమ పథకాలు



గ్రామసభలో మాట్లాడుతున్న డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి

దస్తురాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని డీఆర్డీఏ పీడీ విజయలక్ష్మి అన్నారు. మంగళవారం మండలంలోని దేవునిగూడెం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు స్వీకరించినట్లు తెలిపారు. లిస్టులో పేరు రాని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ సర్ఫరాజ్ నవాజ్, ఎంపీడీవో రమేష్, స్పెషల్ ఆఫీసర్ రాజేశ్వర్ గౌడ్, ఏపీవో రవి ప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు, తదితరులు పాల్గొన్నారు.

మస్కాపూర్ పాఠశాలలో దొంగిలించిన

కంప్యూటర్లు శివారు ప్రాంతంలో ప్రత్యక్షం



మస్కాపూర్ శివారులోని ఓపెన్ ప్లాట్‌లో పడేసి ఉన్న మస్కాపూర్ ప్రభుత్వ పాఠశాల కంప్యూటర్ సామగ్రి

ఖానాపూర్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ఇటీవల మస్కాపూర్ జడ్పీఎస్ఎస్ పాఠశాలలో దొంగిలించబడిన విలువైన కంప్యూటర్లు మంగళవారం గ్రామ శివారు ప్రాంతంలో ప్రత్యక్షమయ్యాయి. సంక్రాంతి సెలవుల్లో పాఠశాలకు తాళం వేసి వెళ్లి పాఠశాల పునఃప్రారంభ సమయంలో చూడగా కంప్యూటర్లు దొంగలించబడినట్టు గుర్తించిన పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు విచారణ వేగవంతం చేయడం, డాగ్ స్క్వాడ్ రావడంతో బెంబేలెత్తిపోయిన దొంగలు దొంగలించిన పాఠశాల కంప్యూటర్ సామాగ్రిని మస్కాపూర్ శివారులోని ఓపెన్ ప్లాట్‌లో పడేసి వెళ్లారు. అటుగా వచ్చిన స్థానికులు ఓపెన్ ప్లాట్‌లో కనిపించిన కంప్యూటర్ సామాగ్రి పాఠశాలదిగా గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కాగా దొంగిలించిన కంప్యూటర్లలో ఒక మానిటర్ మినహా మిగతావన్నీ సదరు ప్లాట్‌లో కనిపించాయి. దొంగలు పడేసి వెళ్లిన కంప్యూటర్ సామాగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. త్వరలోనే దొంగలను సైతం పట్టుకుంటామని ఎస్సై రాహుల్ గైక్వాడ్ తెలిపారు.

సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలను అందిస్తాం : కలెక్టర్ అభిలాష అభినవ్



లబ్ధిదారులను నుంచి అర్జీలను స్వీకరిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

నిర్మల్ అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని కలెక్టర్ అభిలాష అభినవ్ స్పష్టం చేశారు. మంగళవారం నిర్మల్ పట్టణంలోని నాయిడివాడ, నిర్మల్ గ్రామీణ మండలం న్యూ పోచంపాడ్ గ్రామంలో నిర్వహిస్తున్న ప్రజాపాలన వార్డు, గ్రామసభలలో కలెక్టర్ పాల్గొని ప్రజలకు, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... ఈ నెల 26 నుంచి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహారభద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల గురించి గ్రామస్థులకు వివరించారు. ఈ పథకాల కింద అర్హులను గుర్తించేందుకు వీలుగా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించడం జరిగిందని కలెక్టర్ గుర్తు చేశారు. ముఖ్యంగా సాగు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామన్నారు. పంటలు సాగు చేస్తున్న ప్రతి రైతుకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సహాయం అందిస్తుందని తెలిపారు. అదేవిధంగా సాగుభూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద రెండు విడతల్లో రూ.12 వేలు ఇస్తామన్నారు. ఎలాంటి సాగుభూమి లేకుండా, కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకంలో పనిచేసిన కుటుంబాలను అర్హులుగా గుర్తించామన్నారు. కొత్త రేషన్‌కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి, ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని తెలిపారు. ఈ మేరకు వివిధ పథకాల ద్వారా అర్హులుగా గుర్తించబడిన వారి వివరాలను గ్రామసభలో అందరి సమక్షంలో చదివి వినిపించారు. రేషన్ కార్డులజారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, తదితర పథకాల కోసం అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. ఆయా పథకాల కింద ఇప్పటి వరకు దరఖాస్తులు చేసుకోని వారితో పాటు, అర్హత కలిగిన లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేని వారి నుంచి కూడా అర్జీలు స్వీకరించారు. వాటిని సమగ్రంగా పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలు, అనవసర ఆందోళనకు గురి కావాల్సిన అవసరం లేదన్నారు. గ్రామ సభలలో దరఖాస్తులు అందజేయవచ్చని, వీలుపడని వారు ఈ నెల 26 తరువాత ఎప్పుడైనా మండల కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాలకు వెళ్లి సంబంధిత పత్రాలను జతచేస్తూ దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. వచ్చిన ప్రతి దరఖాస్తులను తప్పనిసరిగా పరిశీలించి, అర్హులందరికీ సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని కలెక్టర్ భరోసా కల్పించారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీవో రత్నకల్యాణి, డీఎస్‌వో కిరణ్‌కుమార్, తహసీల్దార్లు రాజు, సంతోష్, ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

పదవతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేలా విద్యార్థులను సన్నద్ధం చేయాలని సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పదవతరగతి పరీక్షలపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, ఉత్తమ ఫలితాలు సాధించేలా సన్నద్ధం చేయాలని ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మొత్తం 9,127 మంది విద్యార్థులు పదవ తరగతులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో జిల్లా రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలువడం జరిగిందని, ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు. విద్యార్థులకు ఎప్పటికప్పుడు మధ్యంతర సన్నద్ధ పరీక్షలు నిర్వహిస్తూ బోర్డు పరీక్షలకు సిద్ధం చేయాలని సూచించారు. గణితం, ఇంగ్లీష్, సైన్స్, ఫిజిక్స్ సబ్జెక్టులలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించాలని, ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ నిరంతరం ప్రత్యేక తరగతులను నిర్వహించాలని ఆదేశించారు. సబ్జెక్టుల వారీగా విద్యార్థుల సందేహాలను నివృత్తి చేయాలని పరీక్షలకు సన్నద్ధం చేయాలని సూచించారు. ప్రతి పాఠశాలలో ఈ నెల చివరి నాటికి 10వ తరగతి సిలబస్‌ను పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులను మానసికంగా దృఢంగా చేసి పరీక్షలపై భయాన్ని తొలగించాలని, పాఠశాలను సులభంగా గుర్తుంచుకునే విధంగా మెళకువలు నేర్పించాలన్నారు. అనంతరం పాఠశాలల వారీగా పదవ తరగతి విద్యార్థుల సంఖ్య, ఇప్పటి వరకు పూర్తి చేసిన సిలబస్, ప్రత్యేక తరగతుల నిర్వహణ, పరీక్షలకు సన్నద్ధమవుతున్న వివరాలను ఆయా పాఠశాలల ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డీఈవో పి.రామారావు, సంక్షేమ శాఖల అధికారులు రాజేశ్వర్‌గౌడ్, అంబాజీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్‌లు పద్మ, సలోమి కరుణ, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే ఏలేటి



పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్

సోన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలో రూ. 18 లక్షలతో ప్రైమరీ స్కూల్ కాంపౌండ్ వాల్, 20 లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవనం, 20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అనంతరం మాదాపూర్, లెఫ్ట్ పోచంపాడ్, గాంధీనగర్, లోకల్ వెల్మల్ గ్రామాల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. మహిళలకు పెన్షన్లు, యువకులకు ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి అని, రైతు భరోసా, రైతు రుణమాఫీ ఇలా అనేక బూటకపు హామీలతో ప్రభుత్వంలోకి వచ్చారన్నారు. గడిచిన సంవత్సర కాలంలో నిర్మల్‌లో రూ.850 కోట్ల మేర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, రావుల రాంనాథ్, మేడిసెమ్మె రాజు, మండల అధ్యక్షులు మార గంగారెడ్డి, మాజీ ఎంపీపీ హరీష్ రెడ్డి, రమేష్ రెడ్డి, మల్లేష్, గంగారెడ్డి, కళ్యాణ్, అంజయ్య, నాగరాజు, ముత్యం రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, ఉదయ్, రమేష్, రాజేశ్వర్, సాయన్న, గంగన్న, ప్రశాంత్, గ్రామ ప్రజలు, గ్రామాల వీడీసీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు గుర్తింపు కార్డులు అందజేత

లోకేశ్వరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని రాజూర గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన అయిటి అనిల్ సొంతఖర్చుతో ఉచితంగా టై, బెల్ట్, గుర్తింపు కార్డులను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎస్సై అశోక్, మాజీ సర్పంచ్ ముత్తాగౌడ్, ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



ప్రతీ విద్యార్థికి ఇంగ్లీష్ భాష నైపుణ్యం తప్పనిసరి

ఎల్టా కృషి అభినందనీయం : డీఈవో రామారావు



మాట్లాడుతున్న డీఈవో రామారావు

నిర్మల్ అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : ప్రతీ విద్యార్థికి ఇంగ్లీష్ భాష నైపుణ్యం తప్పనిసరి అయ్యాయని, జిల్లాలో ఇంగ్లీష్‌భాష అభివృద్ధికి ఎల్టా చేస్తున్న కృషి అభినందనీయమని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) జిల్లా అధ్యక్షులు కడార్ల రవీంద్ర అధ్యక్షతన జిల్లా స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ రాతపరీక్ష, ఉపన్యాస పోటీలను నిర్వహించారు. స్థానిక అనుశ్రుత రిసోనెన్స్ జూనియర్ కాలేజీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఒలంపియాడ్ రాత పరీక్ష పత్రాలను జిల్లా పరీక్షల అధికారి పద్మ, కేజీబీవీ సమన్వయకర్త సలోమి కరుణలు ఆవిష్కరించారు. అనంతరం జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు మాట్లాడుతూ... ఎల్టా జిల్లా శాఖ ఆంగ్ల భాష అభివృద్ధికి విశేష కృషి చేస్తుందని తెలిపారు. విద్యార్థులకు కావలసిన స్టడీ మెటీరియల్ అందజేయడంలోనే అలాగే ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణలు ఇవ్వడంలో ఎల్టా చేస్తున్న కృషి అభినందనీయమని ప్రశంసించారు. ప్రస్తుత రోజుల్లో ఆంగ్ల భాష ఆవశ్యకత పెరిగిపోయిందని, ఈ భాషపై తప్పనిసరిగా పట్టు పెంచుకోవాలని సూచించారు. అలాగే విద్యార్థులు ఆంగ్లభాష నైపుణ్యాలను పెంపొందించుకున్నట్లయితే భవిష్యత్తులో ఉన్నతస్థితికి ఎదగడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్జిలుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. సుభాష్, ఇంగ్లీష్ భాష నిపుణులు డాక్టర్ అఖిలేష్‌కుమార్‌సింగ్, గంగన్న, డేవిడ్‌లతో పాటు ఎల్టా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. భూమన్న యాదవ్, ఆర్థిక కార్యదర్శి రతన్‌కుమార్, జిల్లా బాధ్యులు వేణుగోపాల్, రామ్మోహన్, ఇర్ఫాన్ షేక్, లక్ష్మీపతి, సంధ్యారాణి, శైలజ పాల్గొన్నారు.

కొనసాగుతున్న బడి బయట పిల్లల సర్వే

లోకేశ్వరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో బడిబయట పిల్లల సర్వే నిర్వహిస్తున్నారు. బాల,బాలికలందరికీ విద్యను అందించాలన్న ప్రధానమైన ఉద్దేశ్యంతో సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం బడి బయట పిల్లల సర్వే నిర్వహిస్తూ ఉంటారు. ఈ సర్వేను సీఆర్పీలు వారి కాంప్లెక్స్ పరిధిలో ఎవరైతే మధ్యలో బడి మానేస్తారో వారిని గుర్తించి రిపోర్టు తయారు చేస్తారు. వారి ఏజ్‌ను బట్టి ఆయా పాఠశాలల్లో వారిని చేర్పిస్తారు. వీరి ప్రధాన ఉద్దేశ్యం ప్రతి ఒక్క విద్యార్థి చదువుకునేలా చూస్తారు.